JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 331 20 సోమవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# సమష్టిగా ఎల్‌నినోను ఎదుర్కొందాం..

జనసైన్యం సిటి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు.

ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్ సంజయ్ కుమార్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేయర్లు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళిక తీసుకుంటున్న చర్యలను సమావేశంలో వివరించారు.జిల్లాల కలెక్టర్లు సిపి ఎస్పీలు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ఇరిగేషన్ భూగర్భ జలాలు, విద్యుత్తుతో జిల్లా స్థాయి అధికారులకుకీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు చర్యలే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగును నేల స్వభావానికి అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామసభలు, రైతు వేదికలు, రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.

తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. వ్యవసాయ, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించాలని చెప్పారు.

రాష్ట్రంలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద విడుదల చేసిందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఈ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోగలమని పేర్కొన్నారు. "రైతులు, ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందరం సమిష్టిగా నిలబడి, మిషన్ మోడ్‌లో పనిచేసి ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమిద్దాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.





## రాజకీయాలకు అతీతంగా ఎల్‌నినో సవాల్‌ను ఎదుర్కొందాం..

**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రం ముందున్న పెద్ద సవాల్ అని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తొలిసారిగా ముందస్తు ప్రణాళికతో సమగ్ర కార్యాచరణ చేపట్టిందన్నారు. జిల్లాల కలెక్టర్లు స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌తో క్షేత్రస్థాయిలో పనిచేసి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

రైతులను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి రైతులు, ప్రజలను ఆదుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. విలువైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించి ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు గ్రామ గ్రామాన పర్యటిస్తూ రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగుపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రాబోయే రోజుల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని మంత్రి సూచించారు.ప్రపంచ దేశాలతోపాటు శ్రీ అనేక రాష్ట్రాలు కూడా ఇదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న శ్రీధర్ బాబు, వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులు, ప్రజలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సంక్షోభ నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

## వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి..

**మంత్రి పొన్నం ప్రభాకర్**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాలని, ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చే సమయంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి (మాండేటరీ) చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.

కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉమ్మడి గొంతుకతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని ధర్మపురి, కొండగట్టు, కాళేశ్వరం, వేములవాడ దేవాలయాల్లో వరుణ యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహిద్దామని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకునేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తోందని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక నిధులు విడుదల చేసి రాష్ట్రానికి అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు."ప్రకృతి విపత్తును ఎవరూ ఒంటరిగా ఎదుర్కోలేరు... ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కదిలితేనే ఎల్‌నినో సవాల్‌ను అధిగమించగలం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## కరోనా స్ఫూర్తితో ఎల్‌నినోను అధిగమిద్దాం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కరోనా మహమ్మారి సమయంలో అందరూ సమిష్టిగా పనిచేసి సంక్షోభాన్ని అధిగమించినట్లే, ఇప్పుడు ఎల్‌నినో కారణంగా ఏర్పడుతున్న విపత్కర పరిస్థితులను కూడా సమన్వయంతో ఎదుర్కోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులు, ప్రజలను కాపాడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.పంచాయతీ కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, గ్రామ గ్రామాన రైతులకు ఎల్‌నినో ప్రభావం, వాస్తవ పరిస్థితులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరిస్థితులను దాచిపెట్టకుండా రైతులకు స్పష్టంగా వివరించి, తగిన సూచనలు అందించాలని పేర్కొన్నారు.ఎక్కువ నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, కందులు, పప్పుధాన్యాలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. అలాగే రైతులు పెద్ద ఎత్తున ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గ చూపేలా అధికారులు చైతన్యం కల్పించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజల్లో ధైర్యం నింపాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతులు, ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు."సమష్టిగా పనిచేస్తే ఏ విపత్తునైనా అధిగమించగలం. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం ప్రతి అడుగులోనూ రైతులకు అండగా ఉంటుంది" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

మిగతా13 వ పేజీలో

# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



**జనసైన్యం సిటి**

ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక గొప్ప సంక్షేమ పథకమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు అన్నారు. శనివారం స్థానిక సిరిసిల్ల పట్టణంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. పట్టణానికి చెందిన సుల్తాన్ లచ్చయ్య 60,00 రూపాయలు, మద్దిరాల ప్రతాప్ కు 17500 సదుల లలిత 26000 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

?ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ.. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుస్తుందని కొనియాడారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే సిలిండర్ 200 యూనిట్ వరకు కరెంట్ బిల్లు ఉచితం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉచిత రేషన్ షాప్ దార ఉచిత గా సన్న బియ్యం రైతులకు గిట్టుబాటు ధర ఉద్యోగులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కౌన్సిలర్ సూర నిర్మల,, కోడం నాగభూషణం, కత్తెరపాక ఎల్లయ్య, కోలకని రాజేశం, అనవేని మల్లేశం,తడుక వెంకటేశం సదుల గంగాధర్, ఎండి కలీం, అబ్బగోని లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులు సూరం అయిలయ్యను పరామర్శించిన చాడ వెంకటరెడ్డి



**జనసైన్యం సిటి**

చిగురుమామిడి మండలం రేకొండ లో సిపిఐ నాయకులు సూరం అయిలయ్యను పరమర్శిస్తున్న CPI సీనియర్ నాయకులు, మాజీ MLA కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి . ఇందుర్తి లో మాజీ MPP అమరజీవి వేముల వెంకట్రాజం సంవత్సరీకం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన చాడ వెంకటరెడ్డి .ఈ కార్యక్రమాలలో CPI హుస్నాబాద్ నియజకవర్గ కన్వీనర్ జాగీరీ సత్యనారాయణ,కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,బోయిని వల్లభాయ్ పటేల్,బూడిద సదాశివ, తేరాల సత్యనారాయణ ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి మహ్మద్ ఉస్మాన్ పాషా, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య,తమ్మిశెట్టి రవీందర్, బింగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల మహోత్సవం



కొడిమ్యాల,జన సైన్యం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఆషాఢ మాసంలో గ్రామదేవతలకు సమర్పించే పవిత్ర నైవేద్యమే బోనం. కొత్త కుండలో వండిన అన్నం, పాలు, బెల్లంతో తయారు చేసిన బోనాన్ని మహిళలు తలపై మోసుకుని డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.తెలంగాణ వ్యాప్తంగా గ్రామదేవత అయిన శ్రీ పోచమ్మ తల్లికి ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో బోనాల వేడుకలు వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. “బోనం” అంటే భోజనం అనే అర్థం. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించడం ఈ వేడుక ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల మహోత్సవాన్ని భక్తి పారవశ్యంతో నిర్వహించారు.



# అల్ఫోర్స్ విద్యార్థులు పదో తరగతి సెకండ్ బోర్డు ఎగ్జామ్స్‌లో అత్యుత్తమ ఫలితాలు



**జనసైన్యం సిటి**

విద్యార్థులు చక్కటి ప్రణాళికలతో విద్యను అభ్యసించాలని మరియు ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేసి పట్టు సాధించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి పరీక్షలకు హాజరై అగ్రగామిగా ఉండాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు సెకండ్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థలు ప్రారంభం నాటి నుండి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఇతర విద్యాసంస్థలకు దీటుగా నిలుస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి తెలియదని వారు తెలుపుతూ ప్రతి విద్యార్థి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను తప్పకుండా సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా నిలవాలని వారు చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే విషయాలలో పట్టు వచ్చే విధంగా ప్రోత్సాహం అందించాలని మరియు ఆదర్శంగా నిలవాలని వారు చెప్పారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తూ వారికి వివిధ విషయాల మీద పట్టు సాధించే విధంగా ప్రణాళికను రూపొందిస్తూ చక్కగా అమలుపరుస్తూ విజయ పరంపరను స్థిరపరుస్తున్నామని వారు చెప్పారు.

నిన్న ప్రకటించినటువంటి జదీాజు సెకండ్ బోర్డ్ ఎగ్జామ్స్ ఫలితాల్లో పాఠశాల చెందినటువంటి కె.ఓం కార్తికేయ 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించాడని మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడని, ఎం.శ్రీహిత 494 మార్కులు మరియు ఏ. స్వర విస్మృతి 492 మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 495 మార్కులు అత్యుత్తమైనదని మరియు పాఠశాల ఈ సంవత్సరం కూడా అగ్రస్థానంలో నిలవడం చాలా గొప్ప విషయం అని వారు చెప్పారు అద్భుతమైన ఫలితాలు సాధింపచేస్తున్న బోధనా సిబ్బందిని, బోధనేతర సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తూ సహకారం అందిస్తున్నటువంటి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యుత్తమ స్కోరులకు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు భవిష్యత్తులో మరిన్ని అపూర్వ విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, బోధనా ఒ బోధ నేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి




రాష్ట్రంలో వర్షాభావ నేపథ్యంలో వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురియాలని ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి లక్ష్యం అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ధర్మపురి క్షేత్రంలో వర్షాల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన ఆలయ సిబ్బందికి అర్చకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల అభివృద్ధిలో తల్లితండ్రుల ప్రాముఖ్యత కీలకం




**జనసైన్యం సిటి**

స్థానిక సిరిసిల్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్లో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశము(P T M) పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్. మొండయ్య పాల్గొని, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతిరోజు బడికి పంపించాలని, తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రతిరోజు గంట సమయాన్ని కేటాయించాలని, తల్లిదండ్రుల సమావేశంలో తప్పకుండా పాల్గొనాలని, విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఓ పి.సతీష్ కుమార్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, లక్ష్మీనరసింహస్వామి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రన్నింగ్ కాలమ్

జంతర్ మంతర్ గ్రౌండ్లో
దీక్ష బలవంతపు భగ్నం
చెక్కు చెదరదనుకుంటా
వాంగ్ చుక్ వారి లగ్నం

రాజీనామా డిమాండుతో
మేధావుల లేఖ విడుదల
అయినా సరే సడలకుంది
ధర్మేంద్ర ప్రధాన్ పట్టుదల



-పెనుగొండ బసవేశ్వర్..

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కరీంనగర్ మహిళ విభాగం పట్టణ ఉపాధ్యక్షురాలుగా గడ్డం లత నియామకం



**జనసైన్యం సిటి**

కరీంనగర్: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ జిల్లా మహిళా ను నియమించినట్లు ఫోరమ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ జి. ఎస్ ఆనంద్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులను ఐక్యం చేస్తూ, వారి ఆత్మగౌరవం మరియు సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గడ్డం లత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కరీంనగర్ మహిళ విభాగం పట్టణ ఉపాధ్యక్షురాలు గా బాధ్యతలు అప్పగించిన ఫోరమ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి దక్కడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం ఫోరమ్ తరఫున మరింత చురుకుగా పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని మెరుగు లక్ష్మి స్పష్టం చేశారు. నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు.

## సామాజిక చలనశీలతకు ఆనవాళ్లు వేముల డైరీ రచన "నేనూ... నా ప్రపంచం"



**జనసైన్యం సిటి**

విశ్రాంత అధ్యాపకుడు, రచయిత వేముల సత్యనారాయణ గత యాభై రెండేళ్లుగా నిష్కాపట్యంతో రాసిన డైరీ దినచర్య రచన "నేనూ... నా ప్రపంచం - ఉద్యోగ ప్రస్థానం" సమాజపు ఆటుపోట్లకు విద్యా సంబంధిత చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచిందని ప్రముఖ సాహిత్య పరిశోధకులు డా. మచ్చ హరిదాసు అన్నారు. కరీంనగర్ ఫిలిం భవన్ లో సాహితీ సోపతి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వేముల సత్యనారాయణ స్వీయ రచన ఉద్యోగ ప్రస్థానంను ఆవిష్కరించారు. 1979 నుండి 2012 వరకు ఉపాధ్యాయుడిగా, ఉపన్యాసకుడిగా ముప్పై మూడు సంవత్సరాల పాటు కొనసాగిన సత్యనారాయణ ఉద్యోగ జీవన గమనాన్ని కళాత్మక హృదయంతో హృద్యంగా వెల్లడించడమే కాకుండా ఆనాటి సామాజిక ఆర్థిక రాజకీయ స్థితిగతులను కళ్లకు కట్టించారని కొనియాడారు. నిరంతర కృషితో అంచలంచెలుగా ఎదిగిన సత్యవంతమైన సత్యనారాయణ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం అయిందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. నలిమెల భాస్కర్ మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలోని ఖాళీలను పూరించవలసిన అవసరం ఉందని సూచించారు. రచయితలు ఇష్టంతో చేసే పనులు తమ అంతర్గత శక్తులను ఇనుమడింప చేస్తాయనడానికి వేముల రాసిన ఉద్యోగ ప్రస్థానం పుస్తకమే నిదర్శనం అన్నారు. దినచర్య రాయడం మంచి అలవాటని, అది స్వీయ క్రమశిక్షణను అలవరుస్తుందని పేర్కొన్నారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత డా. బి.వి.ఎన్. స్వామి పుస్తక సమీక్ష చేశారు. ప్రముఖ కవులు జూకంటి జగన్నాథం, బూర్ల వెంకటేశ్వర్లు, కూకట్ల తిరుపతి ఆత్మీయ ప్రసంగాలు చేశారు. రంగినేని మోహనరావు, మద్దికుంట లక్ష్మణ్, పి.ఎస్.రవీంద్ర, నగునూరి శేఖర్, దామరకుంట శంకరయ్య, నడిమెట్ల రామయ్య, కందుకూరి అంజయ్య, గుండు రమణయ్య, సిరిశినహళ్ నీలవేణి, వేముల ప్రభావతి, నలిమెల సావిత్రి, నేదునూరి రాజేశ్వరి, అడువాల సుజాత, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు. అనంతరం వేములను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కవులు రచయితలు ఘనంగా సన్మానించారు .

# ఒకే చంద్రుడు, ఒకే లక్ష్యం, ఒకే భవిష్యత్తు

ఆచార్య: బుర్ర మధుసూదన్ రెడ్డి

(20 జూలై "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" సందర్భంగా)



అమెరికాకు చెందిన నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) సాధించిన అద్భుత విజయ చరిత్రగా 20 జూలై 1969 నిలుస్తున్నది. ఇదే రోజు నాసా ప్రయోగించిన "అపోలో 11" అంతరిక్ష నౌకలో "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" చందమామ ఉపరితలంపై తొలి మానవ కాలు మోపడం జరిగింది. ఈ అపూర్వ ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 20 జూలై రోజున "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ మూన్ డే" నిర్వహించాలని నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ చేసిన ప్రతిపాదనతో 1975 నుంచి పాటించడం కొనసాగుతున్నది. అపోలో 11 చంద్రుడి ఉపరితలంపై దిగిన ఆరు గంటల తర్వాత బయటకు వచ్చి చంద్రుడి ఉపరితలంపై కాలు మోపి రెండున్నర గంటల పాటు తిరుగుతూ అధ్యయనం చేయడం విశేషం. అదే అంతరిక్ష నౌకలో ఉన్న బజ్ ఆల్డ్రిన్ అనే వ్యోమగామి చందమామపై కాలు మోపిన రెండవ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. వీరిరువురు కలిసి చంద్ర మండలంపై కలియ తిరుగుతూ, 47.5 పౌండ్ల పదార్థాలను పరిశోధనల నిమిత్తం సేకరించడం జరిగింది. అపోలో 11లో ప్రయాణించిన మూడో వ్యక్తి పైలెట్ మైఖేల్ కోలిన్స్ చంద్రమండలంపైకి దిగకుండా ఆ ఇరువురు వచ్చేంతవరకు నౌకలోనే వేచి ఉన్నారు. ఈ అంతరిక్ష అద్భుత ఘటనను అమెరికన్లు, ప్రపంచ మానవాళి తమ తమ టివీల్లో చూసి ఆశ్చర్యచకితులు కావడం జరిగింది.

**నాటి ఓ చిన్న అడుగు, నేటి ఓ భారీ ముందడుగు:**

చందమామ ఉపరితలంపై ప్రథమ అడుగు వేసిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వెంటనే మాట్లాడుతూ "నేడు మనిషి వేసిన ఓ చిన్న అడుగు, రేపటి తరం మానవాళికి భారీ ముందడుగు" అంటూ అభివర్ణించడం సముచితంగా ఉన్నది. 1969 -72 మధ్య ఆరు అంతరిక్ష వ్యోమనౌకలు అపోలో 11తో పాటు అపోలో-12, 14, 15, 16, 17ల ద్వారా 12 మంది వ్యోమగాములు చంద్రమండల ఉపరితలంపై కాలు మోపడం జరిగింది. అంతర్జాతీయ చందమామ దినం-2026 ఇతివృత్తంగా "వన్ మూన్, వన్ విజన్, వన్ ఫ్యూచర్ (ఒకే చంద్రుడు, ఒకే లక్ష్యం, ఒకే భవిష్యత్తు)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది.

**చందమామ పుట్టుక, మనుగడ:**

స్వయం ప్రకాశిత అతి భారీ అంతరిక్ష గోళాలను నక్షత్రాలు అని, సూర్యుడి లాంటి నక్షత్రం చుట్టు తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను గ్రహాలు అని, గ్రహాల చుట్టూ తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను ఉప గ్రహాలు అని పిలుస్తున్నాం. శాస్త్రీయ పరికల్పన ప్రకారం, 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం భూమి, అంగారక గ్రహం ఢీకొనడం ఫలితంగా చంద్రుడు అనే శాశ్వత ఉపగ్రహం ఏర్పడింది. భూమితో పోల్చితే నాలుగు రెట్లు చిన్నదైన చందమామ వ్యాసార్థం 3,479 కిమీలు, ద్రవ్యరాశి భూమి కన్న 80 రెట్లు తక్కువగా ఉంటూ, సాంద్రత ఘనపు మీటర్‌కు 3,340 కేజీలు ఉంటుంది. భూమి నుండి 2.39 లక్షల కిమీ దూరంలో ఉన్న చంద్రుడి ఉపరితలంపై సగటు ఉష్ణోగ్రత 107 డిగ్రీల సెల్సియస్, రాత్రి పూట -153 డిగ్రీలతో ఉంటూ, 27.3 రోజులకు ఒకసారి భూమి చుట్టు తిరుగుతుంది. చందమామ స్వయం ప్రకాశితం కానప్పటికీ సూర్యుడి కిరణాలు చంద్రుడిపై పడి పరావర్తనం చెందడంలో రాత్రి వేళల్లో చల్లని వెన్నెలల వర్షాలు కురిసినట్లు చక్కటి అనుభూతి పొందుతాం. సౌర మండలంలో 5వ అతి పెద్ద ఉపగ్రహమైన చందమామ, భూమి చుట్టూ తిరిగే అతి పెద్ద సహజ ఉపగ్రహంగా పేరుగాంచింది. భూకంపాలను పోలిన చంద్ర కంపనాల్లో పలు వాయువులు విడుదల అవుతాయని గమనించారు.

**ఇస్రో చంద్రయాన్ ప్రయాణ ప్రయోగాలు:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అయిన ఇస్రో తలపెట్టిన చంద్రయాన్-1 వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలో 22 అక్టోబర్ 2008 నుంచి 28 ఆగస్టు 2009 వరకు పరిశోధించడం జరిగింది. చంద్రయాన్-2 ప్రయోగంలో 20 ఆగస్టు 2019 రోజున చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా చేరిన తర్వాత హార్డ్ ల్యాండింగ్ కారణంగా ప్రయోగం పూర్తి కానప్పటికీ 98 శాతం వరకు ప్రయోగ లక్ష్యలను చేరుకుందని ఇస్రో తెలపడం గమనార్హం. 23 ఆగస్టు 2023న చంద్రయాన్-3 వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా చేరడం గమనించాం. రానున్న రోజుల్లో చంద్రయాన్-4, చంద్రయాన్-5 అంతరిక్ష ప్రయోగాలను కూడా చేయాలని ఇస్రో ఆసక్తిగా సిద్ధం అవుతున్నది.

అంతర్జాతీయ చందమామ దినం వేదికగా ప్లానిటోరియమ్‌ల సందర్శనలు, అంతరిక్ష అద్భుతాల ఆవిష్కరణలు చేయడం, ఖగోళ - అంతరిక్ష శాస్త్రాల వైపు యువతను ఆకర్షించడం, విద్యాలయాల్లో ఖగోళ క్లబ్బులు ఏర్పాటు చేయడం, బైనాక్యులర్స్ లేదా టెలిస్కోప్ వంటి ఉపకరణాల సహాయంతో సూర్య, చంద్రులను గ్రహణాలను చూడడం, మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడే పరిశోధనల మాలాలను అర్థం చేసుకోవడం లాంటి అంశాలను నిర్వహించవచ్చు. ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలను వృత్తిగా నేర్చుకొని అంతరిక్ష అద్భుతాలను ఆవిష్కరించే ప్రయత్నాలకు నేటి యువత పూనుకోవాలని ఆశిద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలను అభినందిద్దాం.

## రాజకీయాల్లో పారదర్శకత నీతికి నిజాయితీకి మారు పేరు చొక్కా రావు

**జనసైన్యం సిటి**



దివంగత మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు గారి జయంతి సందర్భంగా నగరంలోని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చొక్కారావు జయంతి వేడుకలకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఐటి మరియు పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మరియు కార్పొరేటర్లు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దివంగత నేత మా రాజకీయ గురువు చొక్కారావు గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. వారు రాజకీయాల్లో పారదర్శకత నీతికి నిజాయితీకి మారు పేరు వారిని ఆదర్శకంగా తీసుకొని జిల్లా రాజకీయాల్లో ఎదిగాం..వారి ఆశయాలు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోతాం..వారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నా అని అన్నారు..ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్, ఏం.డి తాజ్,ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, మడుపు మోహన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, బోనాల శ్రీనివాస్, నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, కామ్రెడ్డి రాంరెడ్డి, కిమ్ పహాద్ , మాదాసు శ్రీనివాస్, కంకణాల అనిల్ కుమార్, కుంభాల రాజు కుమార్,తోట అంజయ్య, కొట్టే ప్రభాకర్, పెద్ది గారి తిరుపతి, సాయిని తిరుపతి, షబాన మహమ్మద్, ఖలీల్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, స్వప్న శ్రీ, బసవరాజ్ శంకర్, పెంట శేఖర్, రాచర్ల పద్మ, కుర్ర పోచయ్య, నెల్లి నరేష్, గుండారపు శ్రీనివాస్, వీర దేవేందర్, మార్కరాజు, బత్తిని చంద్రయ్య గౌడ్, సుంకరి గణపతి, తదితరులు పాల్గొన్నారు.


The Pride of TELANGANA | MAHARASHTRA
The Premier for IIT | NEET Coaching
ALPHORES NEET ACADEMY
SCRIPTING HISTORY AGAIN !
CONTINUING THE INDOMITABLE TOUR OF SUCCESS
WITH OUTSTANDING MARKS IN NEET-UG 2026
Dr. V. NARENDER REDDY garu
Chairman
647 DUDAM RITHWIK
564 SIDDHANTA CHATURVEDI
557 SYED MALAZUDDIN
551 P. SHRUTWIKA
548 GULAM MOHAMMED HUSSAIN
541 B. ABHIGNA
540 L. ANANTH SAI
538 N. SRIHITHA
537 D. SHREYANSH
522 K. AKSHITHA
515 B. RUTHWIK
512 J. SRIVYTHRI
509 T. HARSHITHA
508 S.SATHWIKA
507 A. SATYA BRHAMANI
505 B. AKSHARA
502 NIDA
501 G.RISHITHA
501 ZAHRA MAJID KHAN
495 N. MAITHREYI
492 SHEIK NAWAZ ALI
488 SYEDA SARA FATHIMA
486 HANIFA
483 SRIVALLI
482 P. CHANDANA
481 ARSHA HAMSINI
481 BUSHRA MUZAMMIL
480 GANDHAM VYSHNAVI
480 J SARUYUH
476 ARIBA MEHREEN
473 KANDUKURI BRIDGET
473 G. HARSHITHA
469 EMAMA SHAZFA AJAZ
467 GADDE DIYA SRI
467 HABEEBA BATOOL
467 SALEHA KULSUM
465 CH.RISHITHA
465 D. TEJASWINI REDDY
464 JAKKU ANJANA
464 A. VAISHNAVI
464 CH.THANISH
460 RENU SRI
460 SHAZIYA ANJUM
459 SHAHREEN FATHIMA
458 T. MARIYAMMA
456 G. NANDHINI
454 B. DEEKSHITHA
454 K. SRIVANI
453 V. RUCHITHA
452 ZOHA SHAFATAEN
Many More...
RESULTANT LONG TERM NEET BATCHES ARE IN PROGRESS
FREE NEET COACHING WITH RESIDENTIAL FACILITY TO 400+ SCORERS IN NEET 2026
Proud to Share....
150+ ALPHORESIANS
are likely to get the MBBS Seats
CORDIAL WISHES ! STAFF & PARENTS FOR INSPIRATIONAL MOTIVATION & GREAT SUPPORT
SPECTACULAR WISHES ! STUDENTS FOR THE MIRACULOUS MILESTONES
RIMNAGAR 91335 88857 | JAGTIAL 92470 66444 | WARANGAL 9160427444 | HANAMKONDA 91333 12830
ANCHERIAL 91602 64443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444
SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444
KARMANGHAT 92468 34441 | NEW NALLAKUNTA 91608 6744

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## నేటి కౌమార యువత ఫుట్‌బల్ క్రీడ పట్ల మక్కువ పెంచుకోవాలి



**జనసైన్యం సిటి**

ఆధునిక యువత, ముఖ్యంగా పాఠశాల స్థాయి కౌమార యువత ఫుట్‌బాల్ ఆట పట్ల ఆసక్తిని పెంచుకొని ఆ క్రీడలో ముందంజ వేయాలని ప్రముఖ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడు పుల్లూరి గోవింద రావు పిలుపునిచ్చారు. జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ నేటి అన్ని ప్రపంచ దేశాల్లో అత్యంత ఆదరణ కలిగిన క్రీడగా ఫుట్‌బాల్ నిలుస్తున్నదని పేర్కొన్నారు. నేడు అమెరికాలో జరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ పోటీల్లో మెస్సీ లాంటి అత్యుత్తమ ఆటగాళ్లు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యువత వీడియో గేమ్స్ వదిలి మైదాన క్రీడల్లో మక్కువ చూపాలని ఆకాంక్షించారు. మైదాన క్రీడల ద్వారా శారీరక దృఢత్వం కలగడమే కాకుండా మానసిక విలాసం కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు కరీంనగర్ పట్టణ వాస్తవ్యులు ప్రఖ్యాత జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులైన పుల్లూరి గోవింద రావు, గజవెల్లి హరితిషన్, వజీద్? మహ్మద్?, ముడారి చంద్రశేఖర్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ ఎం మహేందర్, లయన్ ఎన్ వేణుగోపాల్, పూర్వ అధ్యక్షులు లయన్ డి తిరుపతి రెడ్డి, పూర్వ కోశాధికారులు కె సత్యం, పి సురేందర్‌లు పాల్గొని క్రీడాకారులను సత్కరించి, అభినందించారు.

## వెల్జీపురం గ్రామంలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



**జనసైన్యం సిటి**


రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, వెల్జీపురం గ్రామంలో వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.? ప్రముఖ వైద్యులు డా. నేరెళ్ల వంశీధర్ గౌడ్ (M D) మరియు డా. చేపూరి కపిల్ సాయి గౌడ్ (E N T) గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.? ఈ శిబిరంలో దాదాపు 300 మంది గ్రామస్తులు వైద్య సేవలు పొందారు. నిర్వహించిన సేవలు: ఉచిత వైద్య పరీక్షలు, బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, వైద్యుల సలహాలు. సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఉన్నత విద్యను అభ్యసించిన వైద్యులు తమ సామాజిక బాధ్యతగా మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు, బీపీ & షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని వెల్జీపురంలో నిర్వహించిన వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డా. నేరెళ్ల వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ... తన అమ్మమ్మ గారి స్వగ్రామమైన వెల్జీపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు మరియు తన బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఉప సర్పంచ్: కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, మాజీ సర్పంచులు: గుండ వెంకటేశం గౌడ్, ఓం సాయి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్: గుండ సరోజన ముత్తయ్య గౌడ్, వార్డు సభ్యులు: బొజ్జ శ్రీనివాస్ దేశెట్టి కవిత బాబు చందర్ , వేములవాడ భారతి రాజేశం , చిలువేరి సంతోష్ రెడ్డి , బొల్లారం ప్రసన్నకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్: ఓరెం రూప భార్గవ్ రెడ్డి, యువజన సంఘ సభ్యులు:వేములవాడ శివకుమార్ , వంగపల్లి నవీన్ రెడ్డి , సుధాగోని నవీన్ గౌడ్ , వేములవాడ రమణాచారి , ఓరెం నిఖిల్ రెడ్డి , సుధాగోని నర్సయ్య ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## బస్వాపూర్ గ్రామములో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు



**జనసైన్యం సిటి**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ బస్వాపూర్ గ్రామములో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పులతో మహిళలు నెత్తిన బోనాలతో పోచమ్మ వద్దకు బయలుదేరి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలతో మొక్కులు తీర్చుకున్నారు.ఏడాదిలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. చిన్నారులు డప్పు చప్పులకు నృత్యాలు చేయగా మహిళలు బోనాలతో తరలి వెళ్లారు.ఈ వేడుకల్లో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొక్కుల రమేష్ గాదాసు భాస్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బ్లూ బెల్స్ హై స్కూల్‌లో ఘనంగా గోరింటాకు వేడుకలు




**జనసైన్యం సిటి**

కరీంనగర్, హనుమాన్‌నగర్‌లోని బ్లూ బెల్స్ హై స్కూల్‌లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో సాంప్రదాయ విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో ఆకర్షణీయంగా పాల్గొని చేతులకు అందమైన గోరింటాకు అలంకరించుకున్నారు. గోరింటాకు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రావణ మాస విశిష్టతను చాటిచెప్పారు.

పాఠశాల కరెస్పాండెంట్ జంగా సునీతా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించే కార్యక్రమాలను పాఠశాలలో నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,



విద్యార్థులు, సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.


Happy Birthday
KANDUKURI
SHANKAR
20
JULY
మంచితనం, సేవాభావం, మృధుస్వభావం,
ఆత్మీయ అనుబంధాలకు అర్థం అతను. కల్మషం లేని స్వచ్ఛమైన
మనసు అతని సొంతం,
ఎల్లప్పుడు అందరి మంచి కోరుకునే గొప్ప మనిషి..
కందుకూరి శంకర్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
అభినందనలతో...
మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ
అండ్ మిత్ర బృందం, కరీంనగర్.



# బ్రతికిన నాడు ఏం తిన్నారో లేదో పోయినాక విగ్రహాలు

వడ్డేపల్లి మల్లేశం

**బ్రతికిన నాడు ఏం తిన్నారో లేదో పోయినాక మాత్రం వాళ్ల పేరున,మిత్రులు, బంధువుల సలహాతో విగ్రహాలు బల్లలు దర్శనమిస్తున్నాయి. సరైన పోషణకు నాడే శ్రద్ధ చేస్తే బాగుండేది కదా.**

అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, దోపిడీ, పీడన, వంచన, హింస, అశ్లీ లత అంతట ఏ రకంగా నైతే వ్యాపించి ఉన్నదో అంతకు మించిన స్థాయిలో కుటుంబాలలో ఈనాడు వివక్షత, హింస ముఖ్యంగా వృద్ధుల పట్ల కొట్టవచ్చినట్లు కనపడుతున్న అంశం కాదంటారా? ఒక్కసారి ఆలోచించండి. ఇది కేవలం ఒక వ్యక్తి గురించి వ్యక్తి పట్ల విమర్శకు సంబంధించిన విషయం కాదు. అంతెందుకు కన్న కొడుకులే తల్లిదండ్రుల గురించి పట్టించుకోనప్పుడు దానికి బాధ్యులను ఇంటి ఇల్లాలు ను చేయడమంటే అవివేకమే అవుతుంది. కుటుంబ బంధాలలో వైరుధ్యాలు అత్త కోడల్ల పోరు కొన్ని దశాబ్దాలుగా ఏదో రూపంలో ఉంటే ఉండవచ్చు. కానీ ముఖ్యంగా ఆనాడు కుటుంబం మేలు కోసం చిన్నపాటి ఘర్షణ పడిన అంతకుమించిన ప్రయోజనం ఉండేది. కొత్తగా వచ్చిన కోడళ్ళకు ఇంటి అలనా పాలన జాగ్రత్తలు మిత్ర బృందము సమాజము బంధువులతో ఉండాల్సిన పద్ధతిని ఏదో రూపంగా శిక్షణ ఇచ్చినట్లుగా అనిపించేది. ఆనాడు వాళ్ళు కూడా ఆ రకంగానే భావించి కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు తమ మను గడ కోసం పోరాడుతూనే కుటుంబ బంధాలను బలోపేతం చేసిన వాతావరణం నాటిది. కానీ మరి నేడో కావాలని ఘర్షణ పడడం, అలాంటి వాతావరణాన్ని కల్పించుకోవడం, వైరుధ్యాలను పెంచుకోవడం, ముఠాలుగా ఏర్పడడం, తాడోపేడో తేల్చుకోవాలని మొండి వాదనకు దిగడం...... ఈ కుట్రలో కుతంత్రాలలో కుటుంబంలోని మగవాళ్లే అగ్రభాగాన ఉండడం అంటే మరింత విచారకరం. ఆధునిక కాలంలో ఈ దుర్గుణం మరింతగా విస్తరించి దూరంగా ఉన్నటువంటి కొడుకులు తల్లిదండ్రులు చనిపోతే వీలుకాదని దహన సంస్కారాలు ముగించమని చెబుతూనే బ్రతికినన్ని రోజులు కూడా యోగక్షేమాలు బాగా చూసుకోమని మాత్రం చెప్పిన దాఖలాలు ఉండడం లేదు. వృద్ధులను చూస్తేనే పరాయి మనుషులుగా భావిస్తూ తమను తాము పరాయి వాళ్ళు గానే భావించుకుంటున్న సందర్భాలు స్పష్టంగా కనబడుతున్నాయి .

**ఎందుకు? ఈ వైరుధ్యాలు వివక్షత నిర్దయ**

బ్రతికున్న మనుషుల కంటే పశుపక్షాదులు, కుక్కలు, సాధు జంతువులు ఇతరులను బాగా చూసుకోవడాన్ని మనం గమనించవచ్చు. ఇది నిజంగా కావాలని చేస్తున్న కుట్ర గానే భావించవచ్చు. సరే ఇందులో కుటుంబ సభ్యులందరికీ పాత్ర ఏదో కొంత ఉంటే ఉండి ఉండవచ్చు. కానీ కడుపులో పుట్టినటువంటి కన్న కొడుకులు ఇంతటి దుర్మార్గానికి పాల్పడడం అంటే భవిష్యత్తు తరాలకు ఇచ్చే సందేశం ఇదేనా? మరి వాళ్ళ పిల్లలు కూడా ఇలాగే చూసుకుంటే సంగతేమిటి? భవిష్యత్తులో ఇలాగే చేయమని చెప్పకనే చెప్పినట్లు అవుతుంది ఇది నిజం కాదా! తన వరకే చూసుకుంటే తన తర్వాత ఉన్నటువంటి బాధ్యులు వారసులు ఈ ఆదర్శాన్ని వాళ్ల తల్లిదండ్రుల యొక్క చేష్టలను గమనిస్తున్నారని అనుకోకపోతే ఎలా? ఈ ద్వంద విధానం స్పష్టంగా మనకు అక్కడక్కడ కనబడుతూనే ఉన్నది. ఈ రకమైన వైరుధ్యం, వివక్షత సమాజంలో విస్తరించకుండా మానవతా వాదాన్ని కొనసాగించడం, మనుషులను మనుషులుగా చూడడం, కుటుంబ సభ్యులను మరింత ప్రేమగా ఆరాధించడం అనే విశాల ఆలోచనను విశ్వవ్యాప్తం చేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం. వ్యక్తులుగా, కుటుంబ సభ్యులుగా తప్పిదాలకు పాల్పడుతున్న మనం మన ఆలోచనలకు స్వస్తి చెప్పి నూతన ఒ రవడిని సృష్టించవలసిన అవసరం ఉంది తద్వారా మంచి జీవితాలను మంచి సమాజాన్ని నెలకొల్పుకుంటే భవిష్యత్తు తరాలు క్షమిస్తాయి లేకుంటే మనకు నేరస్తులుగా, ముద్ర పడిపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త !తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిపాస్తులు ఉండవచ్చు ఉండకపోవచ్చు కానీ అది మాత్రమే ప్రాధాన్యత గల అంశం కాదు కదా! కనిపించిన తల్లిదండ్రులు తమ వారసత్వాన్ని కొనసాగించే క్రమములో వారిని కాపాడుకోవడం వారి జీవితాలకు మంచి ముగింపు ఇవ్వడం మన యొక్క బాధ్యత. ఆ బాధ్యతను నిర్వహించడాన్ని ఇతరులు వచ్చి చెప్పాల్సిన అవసరం ఉందా? మనకు సోయి లేదా? మనం మనిషి పుట్టుక పుట్టలేదా? అని అక్కడక్కడ నిందించే వాళ్లు కూడా ఉన్నప్పుడు అనవసరంగా అగౌరవం పాలు కావాల్సిన అవసరం ఉన్నదా?

“”అనవసరంగా స్త్రీలను ఇందులోకి దించడం అవివేకం ఒకవేళ వారి పాత్ర కొద్దిగా ఉన్నప్పుడు సవరించుకోవడం, పశ్చాత్తాప పడడంతో పాటు వాళ్ళు కూడా తమ కుటుంబాలకు కూడా ఇది వర్తిస్తుంది కదా! అని పునరాలోచన చేసుకుంటే సరిపోతుంది మంచి వైపు మానవత్వం వైపు అడుగులు వేయడానికి. ఈ మార్పును ఆచరిద్దాం ఆలోచిద్దాం భవిష్యత్ తరాలకు అందిద్దాం. “” “”ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాలుగా ఈ వ్యవస్థ మరింత మెరుగైన స్థితిలో ఉండాలని అంతిమంగా సమసమాజ స్థాపన జరగాలని బుద్ధి జీవులు, మేధావులు, మార్క్సిస్ట లు, ప్రపంచ తత్వవేత్తలు నాటి నుండి నేటి వరకు మనలను హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇందులో 100% వాస్తవం ఉంది కానీ కుటుంబ సభ్యుల మధ్యన వివక్షత కొనసాగిస్తూ, హింస దోపిడీ అమానవీయ సంఘటనలకు పాల్పడుతూ ఉంటే కష్టంచి సంపాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందినా ఆ కుటుంబాలకు గుర్తింపు ఏముంటుంది?. డబ్బున్న కుటుంబం అని పేరు తప్ప. మనం కోరుకునేది అది కాదు కదా మానవీయ సమాజాన్ని ఆవిష్కరించడం, ఆర్థికంగా సమాజాన్ని ఉద్ధరించుకోవడం అనే రెండు లక్ష్యాలను సమాంతరంగా సాధించుకున్నప్పుడే ఆ సమాజానికి అర్థం ఉంటుంది.” అలాంటి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి కానీ ద్రోహానికి తలపడకూడదనేదే నా విజ్ఞప్తి.

**స్మారకార్థం బల్లలు విగ్రహాల సంగతేమిటి?**

కానరాని ప్రాంతాలకు చెందిన వాళ్లు తమ పేరున తమ తల్లిదండ్రుల పేరున బల్లల సౌకర్యం కల్పించడం భూములు జాగల దగ్గర తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ఇటీవలి కాలంలో మరింత విస్తృతంగా కొనసాగుతున్నటువంటి అంశం. దానధర్మాలకు త్యాగానికి, మానవతా విలువలకు అద్దం పట్టిన సందర్భంలో ఇలాంటి ఎన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు చేసిన ఎవరు విమర్శించరు.కానీ మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె అన్నట్లు బ్రతికిన నాడు పోషణ సరిగా లేదు కానీ చనిపోయిన తర్వాత మాత్రం వాళ్ళ పేరు చెప్పుకొని పబ్లిసిటీ కోసం తోటి మిత్రులు బంధువుల యొక్క సూచన పాటించి తమకు తాము పెద్దరికం ఆపాదించుకుంటూ చేస్తున్న ఇలాంటి పనులు నిజంగా వ్యక్తిత్వానికి మానవత్వానికి కొలమానాలుగా భావించబడతాయా? ఒక్కసారి ఆలోచించుకుందాం. పిడికెడు మెతుకుల దగ్గర వివాదం, హింస వివక్షత అవమానాలు చీ దరింపులతో బ్రతికినంత కాలం అమానవీయంగా వ్యవహరిస్తున్న ఓ కొడుకుల్లారా! అవసరమైతే నిర్దాక్షిణ్యంగా వారి చావుకు పురమాయించి తరువాత మాత్రము సమాజం ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న వాస్తవాన్ని ఒక్కసారి పశ్చాత్తాపం రూపంలో దీర్ఘంగా ఆలోచిద్దాం. సరే మీ చర్యలు, ప్రజో పయోగ కార్యక్రమాలు, దానధర్మాలు ఎవరు విమర్శించవలసిన అవసరం లేదు కానీ అంతకు మించిన స్థాయిలో వాళ్లను బతికి ఉన్ననాడు పోషించి, ఆదరించి, గౌరవించినారని మనుషులుగా చూసినారనే వాదన సమాజంలో ప్రచారం లో ఉంటే అంతే చాలు. అలాంటి సుగుణాలు మనలో ఉంటే, మనం ద్వేషించకుండా ఆరాధించి ఉంటే మనలను విమర్శించే అధికారం ఏ ఒక్కరికి కూడా ఉండదు. మనం వారి పేరున చేసే ఏ పని అయినా విశ్వవ్యాప్తంగా ప్రచారమైన కూడా అభ్యంతరం లేదు. ఈ రెంటి మధ్యన ఉన్నటువంటి వ్యత్యాసం వాస్తవానికి ప్రచారానికి తేడా ఉన్నప్పుడు మాత్రమే ఈ విమర్శలు ఆటుపోట్లు...... కుటుంబ సభ్యులను అవగాహన చేయించుకోవడంతో పాటు మన వ్యక్తిత్వాన్ని మానవత్వాన్ని పదిల పరుచుకోవడం ద్వారా నిండు హృదయంతో నిజమైన ప్రేమలను తల్లిదండ్రులకు పంచి ఆ తర్వాత వారి పేరున ఎన్ని కార్యక్రమాలైనా చేసుకుందాం! ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడదాం! కానీ బ్రతికి ఉన్న నాడు అమానవీయంగా వ్యవహరించడం ఆందోళనకర అంశం. ఉద్యోగులు వ్యాపారులు కార్మికులు, పేదవాళ్లు ధనికులు అనే తేడా తల్లిదండ్రుల పట్ల వ్యవహరించే క్రమంలో క్రైటీరియా కానే కాదు. మానవత్వానికి చెందిన అంశం అని తెలుసుకుంటే అంతే చాలు.





## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావు నియామకం



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా జువ్వాడి అమరేందర్ రావు గారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మెడికల్ సత్యం గారు అమరేందర్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆదేశించారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నియామకం పట్ల స్పందించిన జువ్వాడి అమరేందర్ రావు మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల తన నిబద్ధతను, విధేయతను నిరూపిస్తూ, అధిష్టానం, డీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. డిసిసి అధ్యక్షునితో పాటు కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్, వెల్మ కృష్ణ రెడ్డి, రాజా నరసింగా రావు, కోల ప్రభాకర్, కర్ర కార్తీక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మొక్కలను నాటుదాం వాటిని సంరక్షిద్దాం



**జనసైన్యం సిటి**
హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో " ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరిద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను సంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ నా విజ్ఞప్తి -- "ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటండి, ఆ మొక్కకు సంరక్షకులుగా నిలవండి." ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ ఈ బాధ్యతను స్వీకరిస్తే మన ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుంది అని తెలిపారు. మనం పర్యావరణాన్ని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటం. అందుకే ఈ మహత్తర ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయి విరివిరి గా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల సత్యనారాయణ సంస్థ సభ్యులు టి. తిరుపతి, విక్రమ్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, ఆలోచన, మేధో చురుకుదనాలను పెంచేదే చెస్ క్రీడ

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

(20 జూలై "అంతర్జాతీయ చదరంగ దినోత్సవం" సందర్భంగా)



20 జూలై 1024 రోజు అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్, 'ఫిడే' అనబడే ప్రపంచ చదరంగ సంస్థ స్థాపించబడిన కారణంగా యునెస్కో చొరవతో 1966 నుంచి ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ చదరంగ దినోత్సవం (ఇంటర్నేషనల్ చెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. చదరంగం ఆట పాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2019 నుంచి అధికారికంగా నిర్వహించడం కూడా ఒక విశేషం. ఫిడే నినాదంగా "మనం ఒకే కుటుంబం" అనే అంశం తీసుకోవడంతో ప్రపంచమే ఒక కుగ్రామం అని ప్రచారం చేయడానికి కూడా ఆస్కారం దొరుకుతోంది.

**చదరంగం ఆటతో వల్ల కలిగే ప్రయోజనాలు :**

అన్ని వయస్సుల వారు ఆడుకునే ఇండోర్ గేమ్‌గా చెక్‌కు పేరున్నది. చదరంగం ఆటతో జ్ఞాన సంబంధ నైపుణ్యాలు మెరుగుపడడం, విద్యను ప్రోత్సహించడం, జ్ఞాపకశక్తి పెరగడం, సామాజిక సమ్మిళితాన్ని సాధించడం, సుస్థిరాభివృద్ధికి మద్దతు లభించడం, వినోదాత్మక అనుభవం కలగడం, పోటీ తత్వం పెంచడం, కళా నైపుణ్యాలు, మానసిక చురుకుదనం పెరగడం లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. నేడు చెస్‌ను ఆన్‌లైన్ గేమ్‌లుగా కూడా ఆడడం జరుగుతోంది. అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేదికగా చదరంగం ఆడడం, పోటీలు నిర్వహించడం, చెస్ క్లబ్బులను స్థాపించడం, కొత్త వారికి నేర్పించడం, చెస్ నేపథ్య కార్యక్రమాలు నిర్వహించడం, సోషల్ మీడియాల్లో ప్రచారాలు నిర్వహించడం, హాష్‌ట్యాగ్‌లను ఉపయోగించి పోస్టులు పెట్టడం, చెక్ క్రీడాకారులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

**చదరంగం ఆట విధి విధానాలు :**

16వ శతాబ్దంలో ప్రారంభమైన చెస్ క్రీడ ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరుగుతూ వినోదాన్ని, మేధో సంపదను పెంచే క్రీడగా గుర్తింపు పొందింది. బుద్ధికి కసరత్తు ఇచ్చే ఆటగా చెస్‌కు ప్రముఖ స్థానం ఇవ్వబడింది. చదరంగం 64 గళ్ళు కలిగిన ఒక చదరపు బల్ల మీద ఆడతారు. ఈ 64 గళ్ళలో నలుపు తెలుపు గళ్ళు ఒకదాని దతర్వాత మరొకటి ఉంటాయి. ఈ ఆటలో 16 తెలుపుతో ఒకరు, 16 నలుపు పావులతో మరొకరు పోటీ పడి ఆడతారు. వీటిలో ఒక రాజు, ఒక మంత్రి, రెండు ఏనుగులు, రెండు గుర్రాలు, రెండు శకటాలు, ఎనిమిది బంట్లు/సిపాయిలు ఉంటాయి.

ప్రపంచ

**చదరంగ శక్తిగా భారత్ :**

భారత్, రష్యా, ఫ్రాన్స్, చైనా, అమెరికా లాంటి దేశాల్లో చెక్ ఆటకు అధిక గుర్తింపు లభిస్తున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా 600 మిలియన్లకు పైగా క్రీడాకారులు చెస్‌ను ఆడుతూ ఆస్వాదించడం జరుగుతోందని అంచనా. భారతదేశం ప్రపంచ చదరంగంలో అగ్రశ్రేణి శక్తిగా ఎదిగింది. భారత చదరంగ ఆటలో ప్రపంచ గ్రాండ్ మాస్టర్లుగా విశ్వనాథ ఆనంద్?, అర్జున్ ఎరిగైసీ, కోనేరు హంపీ, వైశాలి, గుకేష్, ప్రజ్ఞానానంద, అభిజిత్, అనుపమ గోఖలే, దివ్యేందు బారువా, హారిక, హరికృష్ణ, ప్రవీణ్, పరిమార్జన్ నేగి లాంటి ప్రఖ్యాత ఆటగాళ్ళ ఉన్నారు. ఈ ఆట దాదాపు 20 గంటల వరకు ఆడిన సందర్భాలు కూడా ఉన్నాయి.

డిజిటల్ ఏఐ యుగంలో చిన్నారులు, కౌమార యువతను స్మార్ట్‌ఫోన్‌కు దూరం చేస్తూ, చదరంగం ఆట వైపుకు వారి దృష్టిని మరల్చాలి.

## జోష్ నింపిన అల్ఫోర్స్ ఎక్సెల్ క్యాంపస్ "నయా దౌర్" సాంస్కృతిక వేడుకలు

**జనసైన్యం సిటి**
విద్యార్థుల లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని మరియు సమాజంలో ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అల్ఫోర్స్ ఎక్సెల్ (బాలుర రెసిడెన్షియల్ కళాశాల) క్యాంపస్ "నయా దౌర్" పేరుతో నిర్వహించినటువంటి ఫ్రెషెస్ పార్టీ వేడుకలను అట్టహాసంగా విద్యార్థుల కేరింతల మధ్య ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజను ఆచరించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడమే కాకుండా వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభను చాటి అవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. నేడు మన భారత దేశంలో ఎంతోమంది విద్యార్థులు వారి యొక్క అసమాన ప్రతిభతో అమూల్యమైనటువంటి అవకాశాలను సొంతం చేసుకొని పటిష్టమైన స్థానాలలో స్థిరపడుతున్నారని గుర్తు చేస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన విద్యానందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ఆరంభం నాటి నుండి విద్యార్థులకు ప్రతిభ ఆధారిత విద్యను అందిస్తూ అగ్రగామిగా ఉంటున్నామని వారు చెప్పారు. 2025- 2026 విద్యా సంవత్సరంలో వివిధ పరీక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ అగ్రస్థానంలో నిలిచినదని హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు కష్టపడి తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను సమీక్షించుకొని వివిధ స్థాయిలలో నిర్వహిస్తున్నటువంటి పరీక్షల్లో ప్రతిభను చాటి అగ్రగామిగా ఉండాలని వారు చెప్పారు.. వేడుకలలో



భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేసాయి. అదే విధంగా 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక నృత్యాలు అలరింపచేసాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# రక్షణ-అంతరిక్ష రంగాల్లో ప్రయివేటీకరణ విదేశీ అనుభవాలు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ఒక దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేది కేవలం సైన్యం మాత్రమే కాదు. దానికి వెన్నెముకగా నిలిచే రక్షణ పరిశ్రమ, అంతరిక్ష సాంకేతికత, క్షిపణి వ్యవస్థలు, గూఢచారి ఉపగ్రహాలు, రాడార్లు, సైబర్ భద్రత వంటి వ్యూహాత్మక సామర్థ్యాలు కూడా. అందుకే "రక్షణ రంగాన్ని ప్రయివేటుకు అప్పగించడం దేశ భద్రతకు ప్రమాదమా?" అనే ప్రశ్న తరచుగా వస్తుంది. ముఖ్యంగా భారత్‌లో రక్షణ ఉత్పత్తుల్లో ప్రైవేట్ కంపెనీల ప్రవేశం, అలాగే ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలు రాకెట్లను ప్రయోగించడం ప్రారంభమైన నేపథ్యంలో ఈ చర్చ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ అంశాన్ని భావోద్వేగంతో కాకుండా, ప్రపంచ అనుభవాల ఆధారంగా విశ్లేషించడం అవసరం. మొదట ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకోవాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్వీడన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో రక్షణ పరిశ్రమలో ప్రైవేట్ కంపెనీల పాత్ర చాలా పెద్దది. కానీ దాన్ని చూసి "రక్షణ రంగమంతా ప్రయివేటు చేతుల్లోనే ఉంది" అని అనుకోవడం పెద్ద పొరపాటు. వాస్తవానికి ఆ దేశాల్లో ఉత్పత్తి ప్రైవేట్ రంగం చేస్తుంది; కానీ నియంత్రణ, రూపకల్పన ప్రమాణాలు, సాంకేతిక అనుమతులు, గోప్య సమాచారం, ఎగుమతి అనుమతులు, భద్రతా పర్యవేక్షణ మాత్రం ప్రభుత్వ చేతుల్లోనే ఉంటాయి.

అమెరికాను తీసుకుంటే, అక్కడ విమానాలు, యుద్ధ నౌకలు, క్షిపణులు, ఉపగ్రహాలు, రాకెట్లు వంటి అత్యాధునిక వ్యవస్థలను భారీ ప్రైవేట్ సంస్థలు తయారు చేస్తాయి. కానీ అవి ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ సాంకేతికతను ఎవరికి ఇవ్వలేవు. అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్), నేషనల్ రీకానైసెన్స్ ఆఫీస్, నాసా, ఇంటెలిజెన్స్ సంస్థలు ప్రతి దశను పర్యవేక్షిస్తాయి. ఒక ఆయుధాన్ని ఎవరికి అమ్మాలి, ఎవరికి అమ్మకూడదు, ఏ సాంకేతికత దేశం బయటకు వెళ్లకూడదు అనే నిర్ణయాలు పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంది.

అదేవిధంగా యూరప్‌లో కూడా ప్రధాన ఆయుధ తయారీ కంపెనీలు ఎక్కువగా ప్రైవేట్ లేదా మిశ్రమ యాజమాన్య సంస్థలే. కానీ వాటిపై ప్రభుత్వాలకు ప్రత్యేక నియంత్రణ ఉంటుంది. కొన్ని సంస్థల్లో ప్రభుత్వాలకు "గోల్డెన్ షేర్" అనే ప్రత్యేక హక్కు కూడా ఉంటుంది. అంటే దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా సంస్థ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం అడ్డుకోగలదు.

అంతరిక్ష రంగంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అమెరికాలో స్పేస్‌ఎక్స్, బ్లూ ఒరిజిన్ వంటి సంస్థలు రాకెట్లు ప్రయోగిస్తున్నాయి. అయితే అవి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం కావు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ ), రక్షణ శాఖ, జాతీయ భద్రతా సంస్థల అనుమతి లేకుండా ఒక్క రాకెట్ కూడా ప్రయోగించలేవు. సైనిక లేదా గూఢచారి ఉపగ్రహాల ప్రయోగాలు అయితే మరింత కఠిన నియంత్రణలో జరుగుతాయి.అంటే ప్రపంచ అనుభవం చెబుతున్నది ఏమిటంటే ప్రభుత్వం నియంత్రణను వదిలి పెట్టలేదు; ఉత్పత్తి, తయారీ, సేవలలో మాత్రం ప్రైవేట్ రంగాన్ని భాగస్వామిగా మార్చుకుంది.

**అలా ఎందుకు చేశాయి?**

మొదటి కారణం సాంకేతిక పురోగతి. ప్రభుత్వ సంస్థలకు మాత్రమే పరిమితమైతే కొత్త ఆవిష్కరణలు నెమ్మదిగా జరుగుతాయని భావించారు. పోటీ ఉంటే పరిశోధనలు వేగంగా జరుగుతాయని వారి అనుభవం.రెండో కారణం వ్యయం తగ్గించడం. ప్రభుత్వ వ్యవస్థల్లో ఆలస్యం, అధిక ఖర్చు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. పోటీతో ఖర్చు తగ్గుతుందని భావించారు. మూడో కారణం ఉత్పత్తి సామర్థ్యం. యుద్ధం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రమే సరిపోవు. వేల సంఖ్యలో ఆయుధాలు, డ్రోన్లు, మందుగుండు సామగ్రి అవసరమవుతుంది. అందుకే ప్రైవేట్ పరిశ్రమలను కూడా భాగస్వామ్యం చేస్తారు.

**అయితే ఈ రంగంలో రిస్క్ ఫ్యాక్టర్స్ కూడా ఉన్నాయి:**

మొదటిది లాభాపేక్ష. ప్రైవేట్ కంపెనీ ప్రధాన లక్ష్యం లాభం. జాతీయ భద్రత కాదు. ప్రభుత్వం కఠిన నియంత్రణ లేకపోతే వ్యాపార ప్రయోజనాలు జాతీయ ప్రయోజనాల కంటే ముందుకు రావచ్చు. రెండవది సమాచార లీకేజీ. అత్యంత రహస్య సాంకేతికత వేలాది ఉద్యోగులు, సబ్‌కాంట్రాక్టర్లు, విదేశీ భాగస్వాముల ద్వారా బయటకు వెళ్లే ప్రమాదం ఉంటుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగులపై విస్తృత భద్రతా తనిఖీలు, గోప్యతా ఒప్పందాలు, డిజిటల్ పర్యవేక్షణ, కఠిన శిక్షలు అమల్లో ఉంటాయి.

మూడవది గుత్తాధిపత్యం. కొద్దిమంది పెద్ద పారిశ్రామిక సంస్థలకే వరుసగా రక్షణ ఒప్పందాలు వెళితే పోటీ తగ్గుతుంది. ప్రభుత్వం కూడా కొద్ది సంస్థలపై ఆధారపడే పరిస్థితి వస్తుంది. ఇది వ్యూహాత్మకంగా కూడా ప్రమాదకరం. నాలుగోది రాజకీయ ప్రభావం.




భారీ రక్షణ ఒప్పందాలు రాజకీయ విరాళాలు, లాబీయింగ్, అవినీతి, విధాన నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అమెరికాలో కూడా రక్షణ పరిశ్రమ - రాజకీయ సంబంధాలపై దశాబ్దాలుగా చర్చ జరుగుతోంది.

భారత్ లో పరిస్థితి మాత్రం అమెరికాలో వలే పూర్తిగా ఒకేలా లేదు. ఎందుకంటే అమెరికాకు శతాబ్ద కాలంగా బలమైన పారిశ్రామిక మౌలిక వసతులు, కఠిన నియంత్రణ వ్యవస్థలు, స్వతంత్ర పర్యవేక్షణ సంస్థలు ఉన్నాయి. భారతదేశంలో ఇంకా రక్షణ పరిశ్రమ మార్పు ప్రాథమిక దశలోనే ఉంది. భారత్‌లో ఇప్పటికీ క్షిపణుల రూపకల్పన, అణు సాంకేతికత, వ్యూహాత్మక ఉపగ్రహాలు, అణు జలాంతర్గాములు, అనేక కీలక రక్షణ పరిశోధనలు ప్రధానంగా ప్రభుత్వ సంస్థలైన డీఆర్‌డీఓ, ఇస్రో, ప్రభుత్వ రంగ రక్షణ సంస్థల ఆధ్వర్యంలోనే ఇప్పటి వరకు కొనసాగుతున్నాయి.అయితే ప్రైవేట్ రంగంలో ఎక్కువగా ,విడిభాగాల తయారీ, అసెంబ్లింగ్, నిర్వహణ, కొంతమేరకు పరిశోధన వంటి రంగాల్లో భాగస్వామిగా ఉంది.


అయితే ఇటీవల ప్రైవేట్ సంస్థలకు పెద్ద ప్రాజెక్టులు ఇవ్వడం, రక్షణ ఉత్పత్తిలో కార్పొరేట్ పాత్ర పెరగడం వల్ల కొన్ని కీలక ప్రశ్నలు సహజంగానే వస్తున్నాయి. ముఖ్యంగా కొద్దిమంది పెద్ద వ్యాపార సమూహాలకే అధిక అవకాశాలు లభిస్తున్నాయా? టెండర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకమా? సాంకేతిక సామర్థ్యం ఆధారంగానే ఎంపిక జరుగుతోందా? ప్రభుత్వ పర్యవేక్షణ ఎంత బలంగా ఉంది? అనే అంశాలు ప్రజాస్వామ్యంలో విపక్షాలు, మేధావులు, మాజీ శాస్త్రవేత్తలు, జర్నలిస్ట్ లు, సామాన్య ప్రజల నుండి అనేక సందేహాలు చర్చకు రావడం సహజం.

ఇస్రోకు భిన్నంగా ప్రైవేట్ రాకెట్ ప్రయోగాలు ప్రారంభమయ్యాయని చెప్పినప్పుడు కూడా ఒక విషయం గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ సంస్థలు స్వతంత్రంగా దేశ అంతరిక్ష విధానాన్ని నిర్ణయించవు. ప్రయోగ అనుమతులు, భద్రతా ప్రమాణాలు, కక్ష్య కేటాయింపు, వ్యూహాత్మక పరిమితులు అన్నీ ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి. అందువల్ల "ప్రైవేట్ రాకెట్ ప్రయోగం" అంటే "ప్రభుత్వం నియంత్రణ కోల్పోయింది" అని అర్థం కాదు.

అయితే భారత్‌లో ప్రైవేటీకరణ విజయవంతం కావాలంటే కొన్ని షరతులు తప్పనిసరి. రక్షణ ఒప్పందాలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలి. ఒకటి లేదా రెండు కంపెనీలపై ఆధారపడకుండా అనేక సంస్థలకు సమాన అవకాశాలు కల్పించాలి. పార్లమెంటరీ పర్యవేక్షణ బలోపేతం కావాలి. స్వతంత్ర ఆడిట్లు, జాతీయ భద్రతా తనిఖీలు, సాంకేతిక అర్హతలపై కఠిన ప్రమాణాలు ఉండాలి. అత్యంత సున్నితమైన సాంకేతికత, మూల రూపకల్పన, అణు మరియు వ్యూహాత్మక నియంత్రణ మాత్రం ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలి.

రక్షణ రంగంలో ఏ మాత్రం అనుభవం లేని అదానీ గ్రూప్ వంటి ప్రైవేట్ సంస్థలకు రక్షణ రంగంలో అవకాశాలు ఇవ్వడాన్ని కేవలం "దేశద్రోహం"గా లేదా "దేశాభివృద్ధి"గా రెండు పాక్షిక దృష్టితో మాత్రమే చూడటం సరైన విశ్లేషణ కాదు. అసలు ప్రశ్న ఏ కంపెనీకి ఇచ్చారు? అనేది కాదు; ఏ ప్రక్రియలో ఇచ్చారు? ప్రభుత్వం ఎంత పర్యవేక్షిస్తోంది? పోటీ ఉందా? జాతీయ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనేదే కీలకం.

చివరగా, ప్రపంచ అనుభవం ఒక స్పష్టమైన పాఠం చెబుతోంది. రక్షణ పరిశ్రమలో ప్రైవేట్ రంగం ఉండటం అసాధారణం కాదు; కానీ జాతీయ భద్రతపై ప్రభుత్వ నియంత్రణ బలహీనపడటం మాత్రం అత్యంత ప్రమాదకరం. అందువల్ల ఒక దేశానికి సరైన నమూనా "పూర్తి ప్రభుత్వ రంగం" లేదా "పూర్తి ప్రయివేటీకరణ" కాదు. ప్రభుత్వ వ్యూహాత్మక నియంత్రణ, ప్రైవేట్ సాంకేతిక సామర్థ్యం, కఠిన చట్టబద్ధ పర్యవేక్షణ అనే సమతుల్య వ్యవస్థే దీర్ఘకాలంలో దేశ భద్రతకు, సాంకేతిక స్వావలంబనకు, పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత అనుకూలమైన మార్గం.




# నిజమా...కలనా.. కలలాంటి నిజం



జనసైన్యం సిటి

తెలంగాణ బీజేపీలో ఇద్దరు కీలక నేతల మధ్య తలెత్తిన విభేదాలు.. పొలిటికల్ హీట్ను హైకమాండ్ తగ్గించింది, బీసీ నేతలైన బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయి. ఇవి క్రమంగా వర్గపోరుకు దారితీసేలా ఉండటంతో.. అధిష్టానం ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేయగా.. అది ఫలించింది. ఇందుకు తెలంగాణ బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ కె. లక్ష్మణ్ ఇల్లు వేదికైంది. బీజేపీ జాతీయ నేత అభయ్ పాటిల్ ఈ విందుకు హాజరయ్యారు. ఇద్దరు అగ్రనేతల మధ్య ఉన్న మనస్ఫర్థలపై మాట్లాడి.. వాటిని తొలగించి, ఒకే తాటిపైకి తీసుకొచ్చారు. బండి సంజయ్ తనకు, తన వర్గంవారికి పదవులు రాకుండా చేస్తున్నారని,రాష్ట్రంలో సరిగ్గా తిరగనివ్వడంలేదని ఈటల... తన అధ్యక్ష పదవి పోవడానికి ఈటల రాజేందరే కారణ మని బండి సంజయ్ ఆరోపణలు చేసుకున్నట్లు వార్త లొచ్చాయి. అయితే ఎంపీ లక్ష్మణ్ ఇంటిలో పాటిల్తో సమావేశం అనంతరం వీరిద్దరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ మీడియా ముందుకు వచ్చారు. ఇద్దరి మధ్య హైకమాండ్ జరిపించిన చర్చలు ఎట్టకేలకు ఫలించినట్లైంది. భవిష్యత్తులో తెలం గాణలో బీజేపీని మరింత అధికార దిశగా తీసుకెళ్లేం దుకు, గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇద్దరూ కలి సికట్టుగా, వ్యూహాత్మకంగా పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని.. పాటిల్ ఇరువురికీ సూచించినట్లు సమాచారం.



## అన్నదాతలను దోపిడీ చేస్తున్న సీడ్ ప్రొడ్యూసర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి




**జనసైన్యం సిటి**

జిల్లా వ్యాప్తంగా అన్నదాతలను ఆర్థికంగా మోసం చేస్తూ, పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్న జిల్లాలోని సీడ్ ప్రొడ్యూసర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి రైతాంగానికి న్యాయంగా ఒప్పందం ప్రకారం డబ్బులు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సమావేశ నిర్ణయాలను జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి వెల్లడించారు.

సమావేశంలో జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.

జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తారని, ఉత్పత్తి చేసిన విత్తనాలను సీడు ప్లాంట్లకు విక్రయిస్తారన్నారు.

సీడ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ 2025 నవంబర్లో యాసంగి సీజన్ గాను ధరలు నిర్ణయించి రైతాంగంతో అగ్రిమెంట్ చేసుకున్నారని, దీంతో రైతులు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండించి అగ్రిమెంట్ చేసుకున్న ఒప్పందం మేరకు ఆయా సీడ్ ప్లాంట్ లో విక్రయించారన్నారు రైతుల కష్టం సీడ్ ప్లాంట్లకు చేరిన తర్వాత సీడ్ ప్లాంట్ యజమానులు ధరలు తగ్గిస్తూ నిర్ణయం చేయడం రైతులను మోసం చేయడమే అన్నారు. 2025 నవంబర్లో చేసిన అగ్రిమెంట్ ను తుంగలో తొక్కి 2026 మే లో రైతులను దోచుకునే మరో అగ్రిమెంటు రాసుకున్నారని గుర్తు చేశారు. పంట పండించక ముందు ఒక అగ్రిమెంటు పండించిన తర్వాత సీడు ప్లాంట్లకు ధాన్యం తరలివెళ్లిన తర్వాత మరో అగ్రిమెంటు తయారుచేసి రైతుల నోట్లో మట్టి కొట్టే సీడ్ ప్లాంట్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రైతుల నుండి తరుగు పేరుతో తూకం పేరుతో, సంచి బరువు పేరుతో ఒక్కో బస్తా కు రెండున్నర కిలోలు కోతలు విధిస్తూ కోట్ల రూపాయలు అక్రమంగా గడించి బడా బాబులుగా చలామణి అవుతున్న సీడ్ ప్లాంట్ యజమానులపై నాన్ బెలేబుల్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2025 నవంబర్లో ఉన్న అసోసియేషన్ కమిటీ చేసిన తీర్మానాన్ని కాదని అసోసియేషన్ కమిటీ మారడంతో 2026 మేలో నూతన కమిటీ రైతులను నిలువునా దోపిడీ చేసే తీర్మానం చేసిందన్నారు.

రైతులతో ఒప్పందాలు చేసుకొని పంట పండిన తర్వాత మిల్లుల్లో చేరిన తర్వాత ధరలు తగ్గించడం రైతుల గొంతు నులకడమేనన్నారు. ఒప్పందం ప్రకారం మాకు వరి ధాన్యం డబ్బులు చెల్లించాలనిసీడ్ ప్లాంట్ యజమానులను రైతులు అడిగితే తగ్గించి ఇస్తాం మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే మీ ఇష్టం ఉన్నది చేసుకోండి అంటూ రైతులను సీడ్ ప్లాంట్ యజమానులు అవమాన పరుస్తూ బెదిరిస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు సీడ్ ప్లాంట్ల యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, రైతాంగానికి న్యాయంగా ఒప్పందం మేరకు డబ్బులు ఇప్పించని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.తాగు,సాగునీరు అందించాలి

జిల్లావ్యాప్తంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డ నేపథ్యంలో సాగునీరు తాగునీరు అందించాలన్నారు. ప్రజాధనం లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ఆనకట్టలు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రజా అవసరాలకు ఎంత మాత్రం ఉపయోగపడకుండా కాంగ్రెస్ పార్టీ చోద్యం చూస్తుందన్నారు. కన్నె పల్లి నుండి అన్నారం బ్యారేజ్ కి నీటిని లిఫ్ట్ చేయడానికి అవకాశం ఉందన్నారు. కన్నెపల్లి దగ్గర ఉండే నీటిని అన్నారం బ్యారేజ్ దగ్గర లిఫ్ట్ చేయగలిగితే అక్కడినుండి మిగతా ప్రాజెక్టులకు నీళ్లు చేరుతాయని తద్వారా జిల్లా ప్రజల సాగునీరు, తాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో పంటలు వేసిన రైతులు వర్షాలు లేక నష్టపోతున్నారన్నారు. పాలక ప్రతిపక్ష పార్టీలు ఒకరి పైన ఒకరు విమర్శలు కాకుండా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకొని ప్రజా అవసరాలు తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మేడిగడ్డ పిల్లర్ కూలిందని పదేపదే ప్రస్తావిస్తున్నారు తప్ప అక్కడ ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి అని చూడడం లేదన్నారు.

డబల్ బెడ్ రూములు పంచాలి

టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని లేని ఎడల అర్హులైన పేదలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు.

అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

8 రకాల వరి వంగడాలకే బోనస్ చెల్లిస్తామని అధికారులు, ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో ఇతర రకాల నార్లు పోసిన రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ గతంలో ప్రకటించిన 33 రకాల వరి వంగడాలకు బోనస్ యధావిధిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సరఫరా చేయాలి

వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఇబ్బడి ముబ్బడిగా కరెంటు కోతలు చేస్తున్నారని బావుల కింద నాట్లు వేసిన రైతులు అరిగోస పడుతున్నారన్నారు.

కరెంటు రాక నీళ్లు లేక దిక్కుతో స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తూ, శ్రామిక వర్గ ప్రయోజనాలను దెబ్బతీస్తూ కొత్త చట్టాలు తెచ్చారన్నారు.

రైతులకు నష్టం చేసే మూడవ రైతు డిస్కాంను రద్దు చేయాలన్నారు.

కూలీల పొట్ట గొట్టేవి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తయారుచేసి కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలు చేస్తుందన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ ఆగస్టు చివరి వరకు గ్రామాల్లో సభలు, సమావేశాలు, చర్చ గోస్ట్ లు, సదస్సులు, నిర్వహిస్తామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నికరమైన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట్ రెడ్డి,జి.బీమాసాహెబ్ జిల్లా కమిటీ సభ్యులు, ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జి రాజేశం, డి నరేష్ పటేల్, కోనేటి నాగమణి, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట వేసి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి

**జనసైన్యం సిటి**



కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎల్-నినో వలన వర్షా ప్రభావ తీవ్రతను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావు ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి జరిగిన ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను మరియు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.నగరంలోని ఎల్.ఎమ్.డి రిజర్వాయర్ లో ప్రస్తుతం ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉన్నందున డెడ్ స్టోరేజ్ కు మూడు టీఎంసీలు పోను, కేవలం రెండు టీఎంసీల నీళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాబోయే జూన్ వరకు వర్షాలు కురిసే పరిస్థితి లేనందున కరీంనగర్ నగరంలోని లక్ష గృహాలకు, నగర ప్రజలకు, అలాగే మిషన్ భగీరథ కింద కరీంనగర్ జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సంవత్సరం పాటు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. నీటి ఎద్దడిని నివారించేందుకు ఎస్సారెస్పీ లో ప్రస్తుతం ఉన్న 15 టీఎంసీల నీటి నుండి 2 టీఎంసీల నీటిని కాకతీయ కెనాల్ ద్వారా ఎల్.ఎమ్.డి రిజర్వాయర్ కు వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వలన సాగునీరు లేక పంట వేయలేని రైతులకు, అలాగే పంట వేసి నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు రైతుబంధు తరహాలో ఎకరాకు పది వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకునేల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల తాగునీటి అవసరాలను, రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమష్టిగా ఎల్‌నినోను ఎదుర్కొందాం..

(మొదటి పేజీ తరువాయి భాగం)

**ప్రత్యామ్నాయ పంటలే రైతులకు రక్షణ..**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం, సాగునీటి పరిస్థితులపై రైతులకు గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామసభలు, రైతు వేదికల ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో రైతులను చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా కందుల సాగును ప్రోత్సహించాలని, ప్రస్తుతం మార్కెట్లో కందులకు మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ఆ దిశగా ఆలోచిస్తే ఆర్థికంగా లాభపడతారని అన్నారు.మిడ్ మానేరు జలాశయంలో ప్రస్తుతం 7.4 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని పేర్కొన్న ఆయన, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్రహారం, రుద్రారం పంపింగ్ స్టేషన్లలో అదనపు మోటార్లు ఏర్పాటు చేసి స్టాండ్‌బై వ్యవస్థ సిద్ధంగా ఉంచాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ విషయంలో ఇన్‌చార్జి మంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**కందులు, నువ్వులు, జొన్నల సాగుతో రైతులకు లాభాలు..**

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రకృతి విపత్తులు, కరువు పరిస్థితులపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామసభలు, రైతు వేదికల ద్వారా ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యాన్ని వివరించాలని సూచించారు. వరికి బదులుగా కందులు, నువ్వులు, జొన్నలు, పప్పుధాన్యాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఆగస్టు వరకు కూడా ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవకాశం ఉందని తెలిపారు.పప్పుధాన్యాల కొరత ఉన్న నేపథ్యంలో కందులు, నువ్వులకు ప్రస్తుతం దాదాపు రూ.8 వేల వరకు మద్దతు ధర లభిస్తోందని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నిరంతరం అండగా ఉంటుందని, రైతు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు.

తాగునీరు--రైతుల రక్షణే ప్రాధాన్యం..

ఉమ్మడి జిల్లా సమీక్షలో ఎమ్మెల్యేల కీలక సూచనలు

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు.

**ప్రతి ఎమ్మెల్యేకు రూ. కోటి డీఎంఎఫ్ టీ నిధులు కేటాయించాలి: గంగుల కమలాకర్**

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యేకు డీఎంఎఫ్ నిధుల నుంచి రూ. కోటి చొప్పున కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో రైతులు సాగునీటి, ప్రజలు తాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, వైరల్ ఫీవర్లు పెరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్‌లో వైద్య శాఖ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం చెల్లించి, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీరు విడుదల చేయాలి: కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని, వరద కాలువ, కాకతీయ కెనాల్‌లో నీటి ప్రవాహం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**వరి కాకుండా నువ్వులు, ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి: కవ్వంపల్లి సత్యనారాయణ**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వర్షపాతం తక్కువగా నమోదవుతున్నందున రైతులు వరికి బదులుగా నువ్వులు, ఇతర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని సూచించారు. అధికారులు గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని, మానేరు రివర్ ఫ్రంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.

**రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకుందాం: మేడిపల్లి సత్యం**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, రాజకీయాలకు తావు లేకుండా రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలు, పంటల మార్పిడి విధానాన్ని ప్రతి రైతుకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచించారు.

**రామగుండంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి: మక్కాన్ సింగ్**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

**ఎల్లంపల్లి నుంచి ఎల్‌ఎండీకి నీటిని తరలించాలి: కొలగాని శ్రీనివాస్**

కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎల్‌ఎండీ రిజర్వాయర్‌లో 5.2 టీఎంసీల నీరు మాత్రమే ఉందని, ఎల్లంపల్లి నుంచి రెండు టీఎంసీల నీటిని ఎల్‌ఎండీకి తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. అమృత్ వాటర్ పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని, రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రత్యేక నిధులతో బోర్లు వేయించాలి: మహంకాళి స్వామి**

రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించి అవసరమైన చోట్ల బోర్లు వేయించాలని కోరారు. ముందస్తు చర్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.

**కరీంనగర్ జిల్లాను మోడల్‌గా తీర్చిదిద్దుతాం: కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.పంటల మార్పిడి విధానం, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహిస్తూ కరీంనగర్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను ఆదుకోవడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాం: రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గరీమా అగర్వాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, తక్కువ వర్షపాతం పరిస్థితులపై ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, విద్యుత్, భూగర్భ జలాల శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**ప్రతి రైతుకు పంటల మార్పిడి విధానం చేరవేస్తాం: జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విపత్కర పరిస్థితులను రైతులకు వివరించి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లాలో గతంలో వరి సాగు అధికంగా ఉండేదని, ఈసారి సాగు తగ్గి రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ మార్పును మరింత ప్రోత్సహిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

**ఆయిల్‌పామ్‌తో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం: పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.కంది, నువ్వులు, వేరుశనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వం సబ్సిడీతో ప్రోత్సహిస్తున్న ఆయిల్‌పామ్ సాగుపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. గతంతో పోలిస్తే ఈసారి వరి సాగు తగ్గిందని, ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణం పెరిగేలా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని వివరించారు.

## బహుజనుల బద్ద శత్రువులు బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు



**బాన్సువాడ జనసైన్యం సిటి**

బహుజనుల బద్ద శత్రువు లు బిజెపి కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీ లు అని రానున్న ఎన్నికల్లో తెలంగాణ లో ఆ పార్టీ లని ఓడించాలని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు ఏర్పాటు చేసిన జహీరాబాద్ పార్లమెంట్ సమావేశం కి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. రోడ్డు భవనాల అథితి గృహం లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ముందుగా బహుజన పితామహులైన మహాత్మా పూలే , బాబాసీహేబ్ అంబేడ్కర్ మాన్యవర్ కాన్షీరామ్ ల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల (26న) ఇరవై ఆరు న కామారెడ్డి లో చత్రపతి సాహూజీ మహారాజ్ గారి రిజర్వేషన్ ల దివ్యనోత్సవ సభ కి వేలాది గా హజరు కావాలని యువత కు పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడ బహుజనుల వ్యతిరేక ప్రభుత్వాలే అని విమర్శించారు. ఇవి రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలు అని అన్నారు. దేశంలో బిసిలు అన్ని రంగాలలో వెనుకబడి పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి పార్టీ లే అని అన్నారు. నలబై మూడు ఏండ్లు బిసిలకు ఏ రంగంలో రిజర్వేషన్ లు అమలు కాక పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి లే అని అన్నారు. బీఎస్పీ పోరాటం వలన మాన్యవర్ కాన్షీరామ్ గారి పోరాటం వలన వి పి సింగ్ ప్రభుత్వం దిగివచ్చి ఇరవై ఏడు శాతం రిజర్వేషన్ లు అమలు చేసిందని అన్నారు. బిజెపి రాజ్యాంగం రద్దు చేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని అన్నారు. రాజ్యాంగం రక్షణ కోసం ప్రజలందరు బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు బెహన్ జీ కుమారి మాయావతి గారి నాయకత్వంలో తెలంగాణ లో బహుజన రాజ్యం ఏర్పాటు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జి ఉబ్బిత్ వార్ రోహిదాస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గొల్ల సతీష్ , రెండూ జిల్లా ల నాయకులు తదితరులు పాల్గొన్నారు..


తొలి ఏకాదశి రోజున
తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు
కెమసారం తిరుపతి గారు
ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా
ఏకలవ్య జయంతి ఉత్సవాలు
తేది: 20-07-2026 సోమవారం రోజు నుండి
తేది: 25-07-2026 శనివారం రోజు వరకు
ఉదయం 10:00 నుండి
సాయంత్రం 5:00 గంటల వరకు
తెలంగాణ వ్యాప్తంగా ఏకలవ్య జయంతి ఉత్సవాలు జరుపబడును తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర కమిటీ హైదరాబాద్
దాసరి విజయ
రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తెలంగాణ ఎరుకల మహిళా సమితి (T.Y.P.S) అనుబంధం


తొలి ఏకాదశి రోజున
తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు
కెమసారం తిరుపతి గారు
ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా
ఏకలవ్య జయంతి ఉత్సవాలు
తేది: 20-07-2026 సోమవారం రోజు నుండి
తేది: 25-07-2026 శనివారం రోజు వరకు
ఉదయం 10:00 నుండి
సాయంత్రం 5:00 గంటల వరకు
తెలంగాణ వ్యాప్తంగా ,ఏకలవ్య జయంతి, ఉత్సవాలు జరుపబడును తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర కమిటీ హైదరాబాద్
మొగిలి శేఖర్
రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ తెలంగాణ ఎరుకల ప్రజా సమితి


తొలి ఏకాదశి రోజున
తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు
కెమసారం తిరుపతి గారు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా
ఏకలవ్య జయంతి ఉత్సవాలు
తేది: 20-07-2026 సోమవారం రోజు నుండి
తేది: 25-07-2026 శనివారం రోజు వరకు
ఉదయం 10:00 నుండి
సాయంత్రం 5:00 గంటల వరకు
తెలంగాణ వ్యాప్తంగా ,ఏకలవ్య జయంతి, ఉత్సవాలు జరుపబడును తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర కమిటీ హైదరాబాద్
దుగ్యాల ఉపేందర్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి


తొలి ఏకాదశి రోజున
తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు
కెమసారం తిరుపతి గారు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా
ఏకలవ్య జయంతి ఉత్సవాలు
తేది: 20-07-2026 సోమవారం రోజు నుండి
తేది: 25-07-2026 శనివారం రోజు వరకు
ఉదయం 10:00 నుండి
సాయంత్రం 5:00 గంటల వరకు
తెలంగాణ వ్యాప్తంగా ,ఏకలవ్య జయంతి, ఉత్సవాలు జరుపబడును తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర కమిటీ హైదరాబాద్
కూతాడి అశోక్
రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ఎరుకుల ప్రజా సమితి



# మల్కాపూర్ లో మాలల పోచమ్మ బోనాలు

కరీంనగర్ లోని 16వ డివిజన్ లోని మల్కాపూర్ లో ఘనంగా మాల కులస్తుల పోచమ్మ బోనాలు నిర్వహించారు. వాడవాడలా డబ్బు చెప్పులతో పోచమ్మ బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఇంటి నుంచి తీసుకొని మల్కాపూర్ నడివుడ్లో గల గుట్ట వద్దగల పోచమ్మ దేవాలయానికి తీసుకువెళ్లి బోనం సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు













# కరీంనగర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

ఆషాడమాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, శ్రీ వెంకటేశ్వర కాలనీలో 'పోచమ్మ తల్లి బోనాల జాతర' అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భక్తిపూర్వక కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు గారు స్వయంగా నెత్తిన బోనమెత్తి, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.

ఊరేగింపు అనంతరం పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ-వేణు,శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజె నాగులు, ప్రతినిధులు చెప్యాల రాంరెడ్డి, తడిసిన బాల్ రెడ్డి, ముస్కుల విద్యాసాగర్ రెడ్డి, తిప్పారపు శ్రీనివాస్‌లతో పాటు కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డప్పు చప్పుళ్ల మధ్య వైభవంగా కట్టమైసమ్మ బోనాల జాతర

కట్టరాంపూర్‌లోని లేక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఎల్ఎండీ జలవిహార్ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కట్టమైసమ్మ బోనాల జాతర భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.

ఎల్లమ్మ ఆలయం నుంచి శివసత్తుల పూనకాలతో, డప్పు చప్పుళ్ల నడుమ భక్తులు భారీ ర్యాలీగా కట్టమైసమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది గత సంవత్సరాల కంటే మరింత వైభవంగా బోనాల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న బోనం ఎత్తుకొని జలవిహార్ స్విమ్మర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ నర్మదా నర్సన్న గారు తో పాటు జలవిహార్ సిమ్మర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాశం రాజిరెడ్డి మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కలర్ సత్తన్న, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ గంగ తిరుపతి పటేల్ మరియు పలు ప్రతినిధులు పాల్గొన్నారు





